

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,30 నవంబర్ 2025

8 పేజీలు


## పుష్కరాలకు ముందే

# అభివృద్ధి పనులను పూర్తి చెయ్యాలి

**- శాఖల మధ్య సమన్వయంతో పని చేయడం ముఖ్యం**

**- మంత్రి కందుల దుర్గేష్ - ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి**





**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్‌సమావేశమందిరంలోగోదావరి పుష్కరాలు -2027 ఏర్పాట్ల నేపథ్యంలో జిల్లాకలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్న విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించబడింది. పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన అన్నిశాఖల నుంచీ పూర్తి స్థాయి హేతుబద్ధ నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఈసందర్భంగా వెల్లడించారు.రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికందులదుర్గేష్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు-2027 కోసం ముందస్తు ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్ర సమీక్ష జరిపామని తెలిపారు.ఈసమావేశం రాబోయే పుష్కరాలకు ఒక శుభారంభం అని పేర్కొన్నారు. ఉభయగోదావరి జల్లాల్లోఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసేలా పుష్కరాలకు భారీస్థాయిలో సన్నద్ధమవు తున్నట్లు తెలిపారు. శాఖలమధ్య సమన్వయం అత్యంత కీలకమని, ఇప్పటికే అన్నిశాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి అంచనాలతో ముందుకొచ్చారని వివరించారు. పుష్కరాల నిర్వహణకోసం రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్‌అధికారి వీరపాండియన్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించిందని, కేబినెట్ సబ్ కమిటీ కూడా ఏర్పాటుచేసినట్టు గుర్తుచేశారు.ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి

- తరువాయి 2లో..

## కొత్త జిల్లా నోటిఫికేషన్‌పై...

# అభ్యంతరాలు, సూచనలకు ఆహ్వానం !






**- సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్ ప్రకటన**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ప్రధాన కేంద్రంగా 'పోలవరం' నూతన జిల్లా ఏర్పాటు పై ప్రభుత్వం నుండి విడుదలైన ప్రిలిమినరీ నోటిపికేషన్‌కు సంబంధించి, జిల్లాలో నివసించే ప్రజలు నుండి అభ్యంతరాలు, సూచనలు ఆహ్వానించబడుతున్నాయని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ప్రస్తుతం రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలోని 12 మండలాలతో పోలవరం కొత్త జిల్లాను ఏర్పాటు చేసేందుకు ప్రాథమిక ప్రకటన విడుదల అయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ(ల్యాండ్స్-4) శాఖ ద్వారా జారీ చేసిన జీవో ఆర్టీ నెం.1492, తేది 27.11.2025 ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని రంపచోడవరం (8 మండలాలు), చింతూరు ( 4 మండలాలు) రెవిన్యూ డివిజన్ లను కలిపి కొత్తగా "పోలవరం జిల్లా" ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు.

ఈ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆర్.సి.నెం.412/2025/అడ్మిన్.తేదీ: 27.11.2025 ద్వారా ప్రాథమిక ప్రకటన (ప్రిలిమినరీ నోటిఫికేషన్) విడుదల చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత పోలవరం జిల్లా ప్రధాన అంశాలు వివరించారు.

జిల్లా ప్రధాన కార్యాలయం : రంపచోడవరం

జిల్లా పరిధిలో ప్రతిపాదించిన రెవెన్యూ డివిజన్లు, మండలాలు:రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో 8 మండలాలు : రంపచోడవరం,

- తరువాయి 2లో..

## ముఖ్యమంత్రి సహాయనిధి

# పేదలకు వరం

**-బూరుగుపల్లి శేషారావు**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నిడదవోలు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు అన్నారు. నవంబర్ 29వ తేదీ శనివారం వేలివెన్ను గ్రామంలో క్యాంపు కార్యాలయం నందు నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలలో ఇటీవల వివిధ అనారోగ్యాల కారణాలతో హాస్పిటల్ బిల్లు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మొత్తం 37 మందికి రూ 15,68,200 లు చెక్కులను ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగన

- తరువాయి 2లో..

## భక్తజనంతో కిక్కిరిసిన

# వాడపల్లి దివ్య క్షేత్రం





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** చందన స్వరూపుడు కొలువై ఉన్న కోనసీమ తిరుమల వాడపల్లి దివ్య క్షేత్రం శనివారం అశేష భక్తజనంతో సోభిల్లింది. ఉదయం మూడు గంటలకు తిరుప్పావై సేవా కాలం తొలి హారతి కార్యక్రమంతో ప్రారంభమైన దర్శనాలు రాత్రి 10 గంటల వరకు ఏకధాటిగా కొనసాగాయి. స్వామివారు దివ్యాలంకార శోభితుడై భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బాల భోగం నివేదన తదితర కార్యక్రమాలు కన్నుల పండుగ జరిగాయి. తిరుమాడ వీధులన్నీ భక్త జనంతో కిక్కిరిసాయి. భక్తులు ఏడు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకుని పులకించారు. రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు,గుడివాడ,కాకినాడ,తుని, భీమవరం, నరసాపురం, రాజమహేంద్రవరం, ఏలేశ్వరం గోకవరం అమలాపురం తదితర ప్రాంతాల నుండి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపారు. ఆలయం వద్ద బొల్లినేని కిమ్స్ ఆసుపత్రి వారు ప్రతిశనివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

స్వామివారికి దివ్యదర్శనములు ద్వారా,వివిధ రుసుములు ద్వారారూ.55లక్షలు ఆదాయం సమకూరింది.ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక

- తరువాయి 2లో..

## ప్రజా సమస్యల పరిష్కార

# వేదిక ప్రజాదర్బార్

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.కాకినాడపట్టణంలోని శనివారం శాసన సభ్యులు గారి కార్యాలయం నందు కొండబాబు ప్రజా దర్బార్ నిర్వహించారు. వికలాంగ పింఛన్లు, వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు,భూసమస్యలు తదితర సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు తెలుగుదేశం పార్టీ ప్రతివారం

- తరువాయి 2లో..

# రూ.59.60 లక్షల విలువైన బంగారం - వెండి ఆభరణాల స్వాధీనం

**– 6 కేసుల్లో 12 మంది ముద్దాయిల అరెస్ట్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీసు శాఖ తాజా దర్యాప్తు చర్యల్లో భాగంగా వివిధ కేసులలో 350 గ్రాముల బంగారం, 12 కిలోలు 400 గ్రాముల వెండి ఆభరణాలు సహా మొత్తం రూ.59,60,000 విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకుంది. మొత్తం 6 కేసుల్లో 12 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసింది. ఇందులో బంగారం రూ.40 లక్షలు, వెండి రూ.19,60,000 విలువ గలవి. కేసుల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి...

అన్నవరం ఇంటి దొంగతనం కేసు అన్నవరం పిఎస్ – క్రైం నెం.283/2025లో సి.ఎల్లాజీ (పాత ముద్దాయి)అనే నిందితుని అరెస్టు చేసి అతని దగ్గర నుంచి 172 గ్రాముల బంగారం, 1.4 కిలోల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఇతనిపై 20 బైక్ దొంగతనాలు, 2హెచ్‌పి కేసులు నమోదు అయ్యాయి. ప్రత్తిపాడు గోల్డ్‌షాప్‌లో 11 కిలోల వెండి ఆభరణాలు దొంగతనం కేసు ప్రత్తిపాడు పిఎస్ – క్రైం నెం.199/2025లో 11 మంది (7 మంది కార్ గ్యాంగ్, 4 మంది లోకల్ గ్యాంగ్)లలో 9 మంది అరెస్ట్, 2 మంది కార్ గ్యాంగ్ పరారీలో ఉన్నారు. వీరిపై కావలి, నల్లజర్ల పిఎస్‌లలో కూడా కేసులు ఉన్నాయి.

దర్యాప్తు వివరాలు...ప్రధాన నిందితుడు షేక్ ఫక్రుద్దీన్ బిషనై (నెల్లూరు), సహచరులు మధ్యప్రదేశ్ గ్యాంగ్‌కు చెందిన 5 మంది. మొత్తం పాల్గొన్నవారు 10 మంది కాగా ఆరుగురు అరెస్టు అయ్యారు. ప్రత్తిపాడు సీఐ బి.సూర్య అప్పారావు, ఎస్సై ఎస్.లక్ష్మీకాంతం బృందాలు దర్యాప్తు చేసి షేక్ ఫక్రుద్దీన్ బిషనై, మధ్యప్రదేశ్ కు చెందిన కేషు మెహదా, బారిక్ సింగ్, రఘున్ హాటియా, హీరు, మెహరు కల్లు మెహదా లను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడి వాంగ్మూలం ఆధారంగా, తాడేపల్లిగూడెం మండలంలో కర్రీ సాయి చంద్రారెడ్డి ఇంటి వద్ద నుండి 11 కిలోల వెండి ఆభరణాలు పూర్తిగా స్వాధీనం చేశారు. ఇంకా 4 మంది ముద్దాయిలు అరెస్ట్ కావాల్సి ఉంది.జగ్గంపేట–తుని–విజయవాడ పరిధిలో జరిగిన బ్యాగ్ లిఫ్టింగ్ కేసులలో జగ్గంపేట పోలీసులు మొత్తం 176 గ్రాముల బంగారు ఆభరణాలు (రూ.20 లక్షలు) స్వాధీనం చేశారు. కేసుల వివరాలు ఇలా ఉన్నాయి...జగ్గంపేట పిఎస్ – క్రైం నెం.371/2025 (23.11.2025) అన్నవరం–జెవిఆర్ ప్రయాణంలో 95 గ్రాములు బంగారం చోరీ. బాధితురాలు : వి.దేవి (45 సం.); జగ్గంపేట పిఎస్ – క్రైం నెం.373/2025 (24.11.2025) ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద 11 గ్రాములు బంగారం చోరీ. బాధితురాలు: ఆర్.కుమారి (40 సం.); ఎన్టీఆర్ జిల్లా – గవర్నర్‌పేట పిఎస్ – క్రైం నెం.99/2025 (19.11.2025) లెనిన్ సెంటర్ బస్ స్టాప్ వద్ద 55 గ్రాములు బంగారం మాయం; తుని టౌన్ పిఎస్ – క్రైం నెం.216/2025 (23.11.2025) గొల్ల అప్పారావు సెంటర్ వద్ద 15 గ్రాములు చోరీ.పెద్దాపురం ఎస్‌డిపిఓ శ్రీహరిరాజు ఆధ్వర్యంలో, జగ్గంపేట సిఐ వైఆర్‌కె, ఎస్సైలు టి. రఘునాథరావు, జె సతీష్ బృందం అంతర్‌జిల్లా మహిళా దొంగల గ్యాంగ్‌ను అరెస్ట్ చేశారు. తాడేపల్లిగూడెంకు చెందిన గెరక వరలక్ష్మి (27 సం.), మరసాని సత్యవేణి ఏ యరసాని సత్యవేణి (20 సం.)లను అరెస్టు చేశారు. వరలక్ష్మిపై గతంలో సకినేటిపల్లి–2, నూజివీడు–2, ఏలూరు 3 టౌన్–1, తాళ్ళపూడి–1 కేసులు వున్నాయి. వీరివద్ద నుంచి జగ్గంపేట, తుని, గవర్నర్‌పేట తదితర 4 కేసులకు సంబంధించిన 176 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

కేసులను విజయవంతంగా ఛేదించినందుకు పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజు, ప్రత్తిపాడు సీఐ బి. సూర్య అప్పారావు, ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం, అన్నవరం ఎస్సై జె శ్రీహరి బాబు, అదనపు ఎస్సై ఎల్ ప్రసాద్, జగ్గంపేట, కిర్లంపూడి, ప్రత్తిపాడు, అన్నవరం పోలీసు సిబ్బందిని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ కే.వి.సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కేసులలో సుమారు 40 లక్షల రూపాయల బంగారం, 20 లక్షల విలువగల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.



## కౌన్సిల్ సమావేశం మళ్ళీ వాయిదా...!

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కోరం లేక మళ్ళీ వాయిదా పడింది. శనివారం మున్సిపల్ ఛైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన నవంబర్ నెలకు సంబంధించి కౌన్సిల్ సాధారణ సమావేశం ఏర్పాటు చేయగా తెలుగుదేశం పార్టీకి చెందిన కేవలం ముగ్గురు సభ్యులు అనగా బలుసు వాసు, పిల్లాడి సత్యవతి, గౌరెల జయలక్ష్మి లు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన వైసీపీ మెజారిటీ సభ్యులంతా సమావేశానికి గైర్హాజరు కావడంతో, కోరం సరిపడని పరిస్తితులు ఏర్పడ్డాయి. ఉదయం 11 గంటలకు సమావేశాన్ని నిర్వహించేందుకు చైర్ పర్సన్, కమిషనర్ లు ఏర్పాట్లు చెయ్యగా అర గంటపాటు వేచి ఉన్నా సభ్యులు హాజరు కాక పోవడంతో చేసేది లేక సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఛైర్పర్సన్ ప్రకటించారు.

# పుష్కరాలకు ముందే అభివృద్ధి పనులను పూర్తి చెయ్యాలి

మొదటిపేజి తరువాయి

మాట్లాడుతూ,గోదావరి పుష్కరాల నేపథ్యంలో శాఖలవారీగా ప్రతి అంశంపై కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. 2015 పుష్కరాలకు దాదాపు 5కోట్ల మంది భక్తులు హాజరుకాగా, ఈసారి 7–8 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందనిపేర్కొన్నారు.దీనికి అనుగుణంగా రవాణా సదుపాయాలు, భోజనం, త్రాగు నీరు, శానిటేషన్,భద్రతవంటి అంశాలలో ముందు గానే ప్రత్యేక వ్యూహాలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు.శాఖల వారీగా అంచనా నివేదికలు సిద్ధమైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపించి, అవసరమైన నిధులు పొందేందుకు కృషి చేస్తామని తెలిపారు.భక్తులరద్దీ పెరుగుతున్న నేపథ్యంలో,ఘాట్ల అభివృద్ధి, రద్దీ నిర్వహణ, తాత్కాలిక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తామని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, 2015 పుష్కరాల నివేదికలను సమీక్షించి వాటి ఆధారంగా 2027 పుష్కరాలకు అవసరమైన ప్రతిపాదనలను హేతుబద్ధంగా సిద్ధం చేయాలని అన్ని శాఖలను ఆదేశించమని, అందుకు అనుసరించి ఆయా శాఖలు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, 2015 పుష్కరాల్లో చేపట్టిన చర్యలు, ఈసారి చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సమగ్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రత్యేకంగా ఘాట్ మార్గాల విస్తరణ, రద్దీ అంచనాలు, నీటి నాణ్యత, తాత్కాలిక పార్కింగ్, శానిటేషన్, మొబైల్ కమాండ్ కంట్రోల్ యూనిట్లు మొదలైన అంశాలను వివరించారు.

**సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు – ఎమ్మెల్సీల సూచనలు :** ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు – కొవ్వూరు స్టేషన్‌లో ప్రధాన రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ – రియల్‌టైమ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ అమలు చేయాలని సూచించారు.

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి – ఆంధ్రా షుగర్, ఏపీ పేపర్ మిల్స్ కాలుష్య నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలని చెప్పారు.

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ – ఘాట్‌లు, రహదారులు, తాగునీటి సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు – శానిటేషన్ సిబ్బందికి గౌరవభత్యం ఇవ్వాలని, మురుగునీటి పారుదల వ్యవస్థను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. నిధులు కేటాయింపు పై 2026– 27 రాష్ట్ర కేంద్ర బడ్జెట్ లో తగిన నిధులు ప్రతిపాదన కు మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ద్వారా చొరవ చూపాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖరం – ఉభయ గోదావరి జిల్లాలో చేపట్టవలసిన పనులను సమగ్ర ప్రతిపాదనల్లో చేర్చాలని కోరారు.

అనంతరం మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మీడియాతో మాట్లాడుతూ పుష్కరాల ఏర్పాట్లను అత్యంత ఉన్నత స్థాయిలో నిర్వహించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి సమన్వయం చేసుకుంటున్నారని తెలిపారు. అధికారులకు రోడ్డు రవాణా, రైలు సేవలు, పారిశుధ్యం, నీటి నాణ్యత, రద్దీ నియంత్రణ, పర్యాటక సదుపాయాల , రవాణా సదుపాయాలు, దేవాలయాలు అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, వంటి అంశాల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తగిన నిధులు విడుదల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి తెలియ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డి ఆర్వో టి సీతారామ మూర్తి, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, ఆర్డీవో లు రాణి సుస్మిత, ఆర్ కృష్ణ నాయక్, జిల్లా అధికారులు కె గోపినాథ్, ఎస్పివి రెడ్డి, వి శాంతామణి, కె బాలకృష్ణ, టి తిలక్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జిల్లా నోటిఫికేషన్‌పై...
## అభ్యంతరాలు, సూచనలకు ఆహ్వానం !

మొదటిపేజి తరువాయి

దేవీపట్నం, వై.రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి

చింతూరు రెవెన్యూ డివిజన్‌లో 4 మండలాలు

ఎటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం

ప్రస్తుత నోటిఫికేషన్‌కు సంబంధించి జిల్లాలో నివసించే ప్రజలు నుండి అభ్యంతరాలు, సూచనలు ఆహ్వానించబడుతున్నాయని సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ పేర్కొన్నారు. వీటిని ఇంగ్లీష్ లేదా తెలుగు భాషలో, సంబంధిత ప్రాంతానికి చెందిన జిల్లా కలెక్టర్‌కు రాతపూర్వకంగా పంపవచ్చునని తెలిపారు. ఈ నోటిఫికేషన్ విడుదలైన తేదీ నుండి 30 రోజులలోపు అభ్యంతరాలు అందచేయాలన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

మొదటిపేజి తరువాయి

సూర్యారావు,ఉండ్రాజవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాల రామకృష్ణ(శ్రీను) మరియు గ్రామ పార్టీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## భక్తజనంతో కిక్కిరిసిన వాడపల్లి దివ్య క్షేత్రం

మొదటిపేజి తరువాయి

కార్యక్రమాలు అందరినీ అలరించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు,దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు పర్యవేక్షించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్

మొదటిపేజి తరువాయి

ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు ముఖ్యంగా పింఛన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలు వంటి పలు అంశాలపై వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని, ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రజా దర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు అందజేయడం జరుగుతుందని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డు సచివాలయంలో పౌర హక్కుల దినం నిర్వహణ



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : నవంబరు నెల నాలుగవ శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా 7వ వార్డు, 12వ సచివాలయంలో పౌర హక్కుల దినం నిర్వహించడం జరిగిందని తహసిల్దార్ పాపారావు తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి డివిజనల్ విజిలెన్స్ %డ% మానిటరింగ్ కమిటీ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు, రాజమహేంద్రవరం అర్బన్ తహసిల్దారు పాపారావు, టీడీపీ వార్డు ఇంచార్జ్ కోరుమిల్లి శేఖర్, వీఆర్‌ఓలు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

కార్యక్రమంలో ప్రజలు పింఛన్ల మంజూరు, రైస్ కార్డుల్లో పిల్లలను చేర్చడం, ఇండ్లస్థలాల మంజూరు, గతంలో మంజూరైన స్థలాలు ఇంకా అప్పగించకపోవడం వంటి అంశాలపై తమ సమస్యలు, సందేహాలు వ్యక్తం చేశారు. అధికారులు ప్రజల ప్రశ్నలకు స్పందిస్తూ, సంబంధిత నిబంధనలు మరియు ప్రస్తుత చర్యలపై స్పష్టమైన వివరణలు ఇచ్చారు.ఈ సందర్భంగా గొట్టిముక్కల అనంతరావు మాట్లాడుతూ, ప్రజల హక్కుల పరిరక్షణలో సచివాలయ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అర్బన్ తహసిల్దారు పాపారావు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వార్డు ఇంచార్జ్ కోరుమిల్లి శేఖర్ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖలకు తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

# గిరిజన గ్రామాలలో రోటరీ ప్రాజెక్టులు





**- ఏజెన్సీలో చెక్ డ్యాముల ఏర్పాటు**
**- మహిళా సాధికారతకు ప్రాధాన్యత - డా.కళ్యాణ్ చక్రవర్తి**

**కాకినాడ మేజర్ న్యూస్ :** అల్లూరి జిల్లా పాడేరులోని 19 గ్రామాలందు రోటరీ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ట్రస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై. కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షత వహించారు. 19 గిరిజన గ్రామాలలో సుమారు 9 కోట్ల రూపాయల వ్యయంతో వాటర్, ఎడ్యుకేషన్ మరియు టాయిలెట్ ప్రాజెక్టుల నిర్మాణానికి రోటరీ ఆధ్వర్యంలో చేపడుతున్నామని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చెప్పారు. మరో ఐదు కోట్ల రూపాయలు వ్యయంతో చెక్ డ్యాముల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని అదే విధంగా అవసరమైన ప్రాంతాలలో చెక్ డ్యాముల నిర్మాణానికి కూడా కృషి చేయడం జరుగుతుందన్నారు. సిఎస్ఆర్ నిధులు మరియు ఎంపీ లార్డ్స్ సహకారంతో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కూడా చేపట్టే విధంగా కార్యక్రమాలను రూపొందించుకోవాల్సిందిగా ఆయా ప్రాంతాలలో ఉన్న రోటరీ క్లబ్బుల కార్యవర్గానికి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి సూచన చేశారు.

మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి పెట్టామని కృష్ణాజిల్లా నుండి శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించదల్చామని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రకటించారు. ఇప్పటికే మూడు వేల మందికి పైగా మహిళలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని మరో రెండు వేల మందికి కూడా ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పాఠశాల స్థాయిలో ట్రాఫిక్ నిబంధనలు మరియు మాదకద్రవ్యాల ద్వారా కలిగే దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించదల్చామని, దీనిపై డీజీపీ మరియు ఆయా జిల్లాల ఎస్పీల దృష్టికి తీసుకువెళ్లి అనుమతులు కూడా తీసుకోవడం జరిగిందని కళ్యాణ్ చక్రవర్తి చెప్పారు.

రోటరీ డిస్ట్రిక్ట్‌లో రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ అగ్రభాగాన ఉందని ప్రశంసించారు. ప్రతి క్లబ్ కు 500 డాలర్లు వరకు మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో సహాయం చేసేందుకు ప్రాజెక్టుల ప్రతిపాదనను రోటరీ డిస్ట్రిక్ట్‌కు అందజేయాల్సిందిగా సూచన చేశామని, నర్సీపట్నం రోటరీ క్లబ్ ముందుకు వచ్చిందని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చెప్పారు. రోటరీ బ్లడ్ బ్యాంకును సందర్శించిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి స్వయంగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు. ఆయన స్ఫూర్తితో అసిస్టెంట్ రోటరీ గవర్నర్ చామ్స్ బ్యూటీ క్లినిక్ అధినేత అప్పసాని కృష్ణకుమారి, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ కార్యదర్శి ట్రస్ట్ హాస్పిటల్ కిడ్నీ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రవీణ్ సానా, క్లబ్ కోశాధికారి శ్రీఆదిత్య హాస్పిటల్ అధినేత ఉదయ్ చక్రవర్తులు కూడా రక్తదానాన్ని చేశారు. వీరందరికీ రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి అందజేసిన సర్టిఫికెట్లను పిడిజి ఎస్.వి.ఎస్.రావు చేతుల మీదుగా బ్లడ్ డోనర్స్‌కు అందించి ప్రత్యేకంగా అభినందించారు. గోల్డెన్ జూబ్లీ క్లబ్ సందర్శనకు విచ్చేసిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు.కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ కార్యదర్శి ఈశ్వరరావుతోపాటు క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్ళపై స్పెషల్ డ్రైవ్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో ఇంటి పన్నులు, కుళాయి పన్నుల వసూళ్ళకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ తెలిపారు. దీనికి సంబంధించి, మండలంలో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ప్రజలు కూడా పన్నులు సకాలంలో చెల్లించి, సిబ్బందికి సహకరించి, గ్రామాల అభివృద్ధికి తొడ్పాడాలని ఎంపిడిఓ సూచించారు. దీనిలో భాగంగా దివిలి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ పంచాయతీ సెక్రటరీలు నిర్వహించి, దివిలి గ్రామంలో రూ.68,853/- వసూలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు వి.శ్రీనివాసరావు, షావలి, ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం దిశగా కూటమి ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే కొండబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పేద ప్రజల సొంతింటి కలలు సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. శనివారం సాయంత్రం నగరంలోని సంజయ్ నగర్ శివారులో నిర్మాణంలో కొనసాగుతున్న టెడ్కో గృహ సముదాయాన్ని ఆయన నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, హౌసింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా 950 గృహాల నిర్మాణ పురోగతిపై అధికారులు నుండి వివరాలు సేకరించిన ఎమ్మెల్యే, అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పేదల గృహాలపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని విమర్శించిన ఆయన, కూటమి ప్రభుత్వం మాత్రం పేదవారి సొంతింటి కలలు నిజం చేసే దిశగా కృషి చేస్తోందని స్పష్టం చేశారు. జనవరి నెలలో గృహాలను లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, టిపిఆర్ఓ శైలజ, టెడ్కో అధికారులు ఎస్.ఇ. గంగరాజు, డి.సురేంద్ర, ఏఈ మోహన్, మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వమిత్వ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న స్వమిత్వ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో సర్వే పూర్తిచేసేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. స్వమిత్వ సర్వే పురోగతిపై శనివారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి సర్వే, రెవెన్యూ, పంచాయితీ అధికారులతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు, మండల సర్వేర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాలవారీగా గ్రౌండ్ ట్రూతింగ్, వెక్టరైజేషన్ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో ఇంటి యాజమాన్య హక్కులను అందించడానికి భారత ప్రభుత్వం స్వమిత్వ పథకం ప్రారంభించిందన్నారు. ఈ పథకం కింద కాకినాడ జిల్లాలో 217 రెవిన్యూ గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గ్రౌండ్ ట్రూతింగ్ 99 శాతం, వెక్టరైజేషన్ ప్రక్రియ 65 శాతం పూర్తి అయ్యాయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సర్వే, రెవెన్యూ, పంచాయితీ అధికారులు.. క్షేత్రస్థాయి లోని మండల, గ్రామ సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సమన్వయం చేసుకొని రానున్న డిసెంబర్ 02 నాటికి వెక్టరైజేషన్ ప్రక్రియ తప్పనిసరిగా నూరు శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన ఈ స్వమిత్వ పథకం పనులపై తక్కువ ప్రగతి కనబరిచిన మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సర్వే పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.జూమ్ కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, ఏడీ సర్వే కె.శ్రీనివాసరావు, అన్ని మండలాల తహశీల్దార్లు, మండల, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## పురమిత్ర యాప్‌తో సేవలు సులభం

**- ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన కాకి నాడ నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని మున్సిపల్ కార్పొ రేషన్ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారా యణ పేర్కొన్నారు. శనివారం బాహ్య పర్యటనలో భాగంగా రేచర్లపేట మెయిన్ రోడ్డు, వినాయక కేఫ్ రోడ్డుపరిధిలో పారిశుధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడిన ఆయన, పారిశుధ్యంపై అవగాహనతో పాటు పురమిత్ర యాప్ ఉపయోగంపై సూచనలు అందించారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా కోరారు. "పారిశుధ్యం, మంచినీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు వంటి ఏవైనా పౌర ఇబ్బందులను పురమిత్ర యాప్ ద్వారా అధికారులు వెంటనే తెలుసుకొని త్వరితగతిన పరిష్కరిస్తారు" అని ఇన్చార్జి కమిషనర్ తెలిపారు. రైతు బజార్ ప్రాంతంలో పారిశుధ్య సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన ఇన్చార్జి కమిషనర్, రైతులతో మాట్లాడి మిగిలిపోయిన కూరగాయ వ్యర్థాలను డస్ట్‌బిన్‌లలో వేయాలని సూచించారు. అక్కడ పార్కింగ్ సమస్యలు అధికంగా ఉండటంపై కూడా స్పందించిన ఆయన, సరైన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కే.టీ. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ సత్తప్ప నాయుడు,శానిటరీ ఇన్స్పెక్టర్లు సుదర్శన్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు,
మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతి జలగలు

– విజిలెన్స్ రిపోర్టు ఆధారంగా రూ. 15.35 లక్షలు రికవరీ
– కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ వెల్లడి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం మున్సిపాలిటీని దశాబ్దాలుగా అవినీతి జలగలు పట్టిపీడిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో జరిగిన అవినీతి పనులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టడం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం దీనికి నిదర్శనంగా నిలుస్తుంది. ఇదే విషయంపై శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీవ్ర చర్చ నడిచింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గండేపల్లి సూర్యవతి రామారావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. తమ ఫిర్యాదు ద్వారానే అవినీతి విషయం బయటకు వచ్చిందని వైఎస్ఆర్సిపి, టిడిపి కౌన్సిలర్లు ఒకరిపై ఒకరు వాదనలకు దిగారు. కౌన్సిల్ ప్రతిపక్ష నేత అల్లవరపు నగేష్ మాట్లాడుతూ... పిఠాపురం స్థానిక జగ్గయ్యచెరువు కాలనీలో 16 లక్షల విలువైన ఎప్పుడో జరిగిన పనులకు పైపులను పనులకు గత ఎమ్మెల్యే దొరబాబు బిల్లులు తీసుకోవడం జరిగిందని, టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు వైసీపీ హయాంలో రెండవసారి బిల్లులు తీసుకోవడం జరిగిందని ఆరోపించారు. దీనిపై కోఆప్షన్ సభ్యులు గండేపల్లి బాబి మాట్లాడుతూ... విశ్రాంత జిల్లా జడ్జి అర్థమూర్ మోజేష్ విజిలెన్స్ కు ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు వచ్చిందని గుర్తు చేశారు. పిఠాపురం మున్సిపాలిటీలో ఇటీవల విజిలెన్స్ అధికారులు నివేదిక ఆధారంగా అసలు ఎంత అవినీతి జరిగిందన్న ఆరోపణలకు కమిషనర్ పి. రాజు మాట్లాడుతూ... విజిలెన్స్ అధికారుల నివేదికలో రూ. 7.73 కోట్ల అభివృద్ధి పనులకు గాను రూ 1.27 కోట్ల జరిగిన అభివృద్ధి పనుల్లో లోపాలు గుర్తించి 9 వర్కులకు గాను రూ 15.35 లక్షలు కాంట్రాక్టర్లు నుండి రికవరీ చేయవలసిందిగా పై అధికారుల నుండి ఆదేశాలు వచ్చినట్లు వివరించారు. వీటిలో వన్ వే ట్రాఫిక్ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ వజ్రపు శ్రీనివాసరావు నుండి అధిక మొత్తంలో రూ.11.21 లక్షలు రికవరీ కోరడం జరిగిందన్నారు. డబల్ అసెస్మెంట్ లు పేరుతో 206 అసెస్మెంట్లు గాను రూ. 88.25 లక్షలు రద్దు చేయడం అంశం వాయిదా వేయాలని తలిశెట్టి వెంకటేశ్వరరావు, బొజ్జ జగదీశ్వరి కోరగా... అల్లవరపు నగేష్ వాయిదా వేయడం కుదరదని కౌన్సిల్ ముగిసిన వెంటనే ప్రత్యేక అధికారి పాలనలో వాటిని ఆమోదించడం జరుగుతుందని, ఈ అంశం ఆమోదించాలని పట్టుబట్టారు. ఎజెండాలో మిగిలిన అంశాలని ఏకగ్రీవంగా ఆమోదించారు. డ్రైవర్స్ కాలనీలో రూ. 60 లక్షలతో పైప్ లైన్ పనులు ప్రారంభించి సగంలో ఆపివేయడం సరికాదని, కౌన్సిల్ సభ్యులు బోనాసుల శివ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ పశ్చిమల్ల జ్యోతి మాట్లాడుతూ... పిఠాపురం రథాల పేటలో అసలు 19వ వార్డు ఉందా లేదా...? మా వార్డులో డ్రైన్లు రోడ్డు అడిగి నాలుగు సంవత్సరాలు అయిందని, ఇప్పటికీ ఎజెండాలో పెట్టలేదని, అలాగే పార్కు అధ్వానంగా తయారయిందని, పార్కు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే నెలలో నిరాహారదీక్ష కూర్చుంటానని హెచ్చరించారు. పట్టణంలో శానిటేషన్ అధ్వాన్నంగా ఉందని కౌన్సిల్ సభ్యురాలు పంపన బోయిన అన్నపూర్ణ అధికారులను నిలదీశారు. తక్షణం అదనపు సిబ్బందితో చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే గతంలో పనిచేసిన టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, డి ఈ ఈ భవాని శంకర్ పై ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. అలాగే పట్టణంలో కాంట్రాక్టర్ సురవరపు మునేశ్వరరావు 30 వార్డుల్లో పనులు అప్పగించినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంబి ,ంచలేదని ఇలాంటి కాంట్రాక్టు తొలగించాలని కౌన్సిల్ సభ్యులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. వచ్చే నెలలోపు వర్కులు ప్రారంభించని పక్షంలో బ్లాక్ లిస్టులో పెడతామని తెలిపారు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ అధికంగా ఉందని, వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించి ముందుకు వస్తున్నారని, వారిపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సభ్యులు అధికారులు కోరారు. 29 వ వార్డులో మున్సిపల్ ఖాళీ స్థలంలో కమిటీ హాల్ కట్టాలని అనేకమార్లు అధికారులకు మొరపెట్టు కున్న నేటికీ కౌన్సిల్ అజెండాలోకి అంశం తీసుకురావకపోవడంపై చైర్ పర్సన్ పోడియం ముందు కింద కూర్చుని రాయపరెడ్డి పావని నిరసన వ్యక్తం చేశారు.

## శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామివారిని దర్శించుకున్న సిఐ దంపతులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేయున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం పెద్దాపురం సిఐ పి.విజయశంకర్ దంపతులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి సిఐ విజయశంకర్ దంపతులకు స్వాగతం పలికి, స్వామివారి దర్శనం కల్పించి, వేదపండితుల చేత వేదాశీర్వచనాలు అందజేసి, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, మరియు ధర్మకర్తలు, వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, తదితరులు ఉన్నారు.

## పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి

– ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ



**పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ :** పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని దివిలి గ్రామంలో శానిటేషన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన పర్యటిస్తూ డ్రైన్లలో ఎప్పటికప్పుడు పూడిక తీయించి, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటింటికి వెళ్ళి తడి పొడి చెత్త వేర్వేరుగా సేకరణ నిర్వహించి, ఎస్డబ్లూపి కేంద్రాలకు తరలించాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, చెత్త, చెదారం వీధులలో వేయకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్డబ్లూపి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం పంచాయతీలో హౌస్ టాక్స్ వసూళ్ళు, ఐవిఆర్ఎస్ కాల్స్, సర్వేలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ నక్కా సత్యనారాయణమూర్తి, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## వెంకన్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్యాన్నదాన పథకానికి శనివారం విజయవాడకు చెందిన లేలపల్లి నారాయణ, రేవతి దంపతులు రూ. లక్ష విరాళాన్ని అందించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రములతో సత్కరించారు. దాతలకు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# ఆలయ ఈఓ సత్యనారాయణకు ఘన వీడ్కోలు

– నూతన బాధ్యతలు స్వీకరించిన రాపాక శ్రీనివాస్



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో ఉన్న శ్రీ మందేశ్వర శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానాల కార్యనిర్వాహణాధికారి జె. సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమం శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సత్యనారాయణ గత ఆరు సంవత్సరాలుగా ఈ ఆలయాలకు కార్యనిర్వాహణాధికారిగా పనిచేశారు. ఈ కాలంలో ఆలయ అభివృద్ధి పనులు, ధార్మిక కార్యక్రమాల విస్తరణ, నిర్వహణ వ్యవస్థ సమర్థత పెంపు వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని అధికారులు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ నిర్వహణను చక్కదిద్దడంలో ఆయన చూపిన కర్తవ్య నిబద్ధతను అందరూ ప్రశంసించారు. కొత్త ఈఓగా రాపాక శ్రీనివాస్ బాధ్యతలు..ప్రస్తుతం సర్పవరం శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ఇంచార్జి కార్యనిర్వాహణాధికారిగా పనిచేస్తున్న రాపాక శ్రీనివాస్కు అదనపు బాధ్యతగా ఇంద్రపాలెం శ్రీ మందేశ్వర – శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయాల ఈఓగా నియామకం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తామని తెలిపారు. పదవీ విరమణ సందర్భంగా జె. సత్యనారాయణకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా, బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు మాట్లాడారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సత్యనారాయణ సేవలు మరువలేనివి. ఆలయ అభివృద్ధి–శుభ్రీకరణ పనులు, భక్తులకు అనుకూల వాతావరణం కల్పించడం వంటి విషయాల్లో ఆయన చేసిన కృషి విశేషం అని పేర్కొన్నారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ సేవ చేయడం నా భాగ్యంగా భావిస్తున్నానన్నారు. ఈ ఆరు సంవత్సరాలు ఎంతో సంతృప్తికరంగా గడిచాయని, సహకరించిన అధికారులు, సిబ్బంది, భక్తులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు న్నారు.ఈ కార్యక్రమంలో ఈవోలు కె.నాగేశ్వరరావు, ఎన్.ఎస్.వీర భద్రరావు, ఆర్.రాజేశ్వరరావు, వి.ఫణీంద్ర కుమార్, సోమరాజు, శివబాబు, వేణు, లక్ష్మణ్, శ్రీనివాస్, దేవాదాయ సిబ్బంది సి.హెచ్.రాజు, ఎస్.రాజ్ కుమార్, కళ్యాణ్, లక్ష్మణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని ఉత్తేజపరుస్తూ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న విద్యార్థులు



పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శనివారం దుర్గాప్రసాద్ స్కూల్ విద్యార్థులు సనాతన ధర్మాన్ని ఉత్తేజపరుస్తూ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి సూచనల మేరకు దేవస్థాన సిబ్బంది దర్శనం కల్పించి, చిన్నారులకు అనంతరం ప్రసాదం, అమ్మవారి ఫోటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదుల రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్,వరహాలు, లోవ, శివ ఉన్నారు.

# నిడదవోలు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాం - మంత్రి కందుల దుర్గేష్

- వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు - మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు మున్సిపాలిటీ వజ్రోత్సవాల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి
- నిడదవోలు అభివృద్ధికి మంత్రి కందుల దుర్గేష్ చేస్తున్న కృషిని అభినందించిన ఎంపీ పురందేశ్వరి




**నిడదవోలు, మేజర్ న్యూస్ :** నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పాటై 60 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలు శనివారం ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ ముగింపు కార్యక్రమానికి రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి కందుల దుర్గేష్ ఆమెకు ఘన స్వాగతం పలికి, అనంతరం ఇద్దరూ కలిసి నిడదవోలు మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రతిని సభా వేదికపై ఆవిష్కరించారు. నిడదవోలు ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఈ స్పెషల్ గ్రేడ్ హోదాను వజ్రోత్సవాల ముగింపు వేళ ప్రకటించే అవకాశం రావడం ఆనందకరమని మంత్రి దుర్గేష్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సాధారణ నిధులతో రూ.72.45 లక్షల వ్యయంతో 4, 12, 18, 19, 26వ వార్డుల్లో చేపట్టే సీసీ రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

స్పెషల్ గ్రేడ్ హోదాతో పట్టణానికి మరిన్ని కేంద్ర, రాష్ట్ర నిధులు లభించే అవకాశముండి పచ్చదనం, పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధికి నూతన మార్గాలు తెరుచుకుంటాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. గత 15 నెలల్లో నిడదవోలు పట్టణంలో రూ.151 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. ఇందు వరకూ ఉన్న అనేక సమస్యలను పరిష్కరించడంలో ఈ నిధులు కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఎంపీ ల్యాడ్ నిధుల ద్వారా కూడా దాదాపు కోటిన్నర రూపాయలు నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించబడినట్టు ఎంపీ పురందేశ్వరి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం జల్‌జీవన్ నిధులను దారి మళ్లించిందని విమర్శిస్తూ, ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో గోదావరి జలాలను నిడదవోలు ఇంటింటికీ చేరుస్తామన్నారు. త్వరలోనే 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో మినీ స్టేడియం, మార్కెట్ యార్డ్, సాటర్ హౌస్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో నిడదవోలు కీలక భాగంగా రూ.3 కోట్లు మంజూరై పర్యాటక కేంద్రంగా అభివృద్ధి జరుగుతున్నదని చెప్పారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, ముఖ్య రహదారుల అభివృద్ధి వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్టు మంత్రి తెలిపారు. ముగింపు వేడుకలను విజయవంతం చేసిన ప్రజలకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. నిడదవోలు జంక్షన్‌లో అన్ని రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ పురందేశ్వరిని కోరారు. తాను అధికారాన్ని అనుభవించడానికి కాదు, ప్రజలకు సేవ చేయడానికి ప్రజాక్షేత్రంలోకి వచ్చానని స్పష్టం చేశారు. మంచి పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ నిడదవోలు అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలోనూ మంత్రి కందుల దుర్గేష్ నిరంతర శ్రద్ధతో, నిబద్ధతతో పనిచేస్తున్నారని అభినందించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు అందించిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నిడదవోలు వజ్రోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని ప్రశంసించారు. నిడదవోలు యొక్క 13వ శతాబ్దపు చరిత్రను, నిరవద్యపురం, నిడదప్రోలు అనే పూర్వ నామాలను స్మరించారు. అమృత్ స్టేషన్ అప్‌గ్రేడ్‌లో భాగంగా రూ.27 కోట్లు, ఎన్టీఆర్ నగర్‌కు రూ.4.5 కోట్లు, టిడ్కో గృహాలకు రూ.85 లక్షలు కేటాయించిన విషయాన్ని వివరించారు. టిడ్కో గృహాలను 2026 జూన్ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అందించనున్నట్టు మంత్రి నారాయణ ఇచ్చిన మాటను గుర్తు చేశారు. నిడదవోలు రైల్వే ఓవర్ బ్రిడ్జ్ 65% పూర్తి అయ్యిందని, మిగతా భాగాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. మంత్రి దుర్గేష్ వివిధ మార్గాల్లో నిధులు సమీకరించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆమె ప్రశంసించారు.


# మండల ప్రజా పరిషత్ బడ్జెట్ ఆమోదం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అధ్యక్షులు బొబ్బరాడ సత్తిబాబు, మండల ప్రజా పరిషత్, సామర్లకోట వారి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ బడ్జెట్ సమావేశము మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం జరిగియున్నది. సదరు సమావేశమునందు 2025-26 సవరణల బడ్జెట్ మరియు 2026-27 అంచనాల మిగులు బడ్జెట్ రూ.81600/-లతో గౌరవ సభ్యులకు వివరించగా ఏకగ్రీవంగా ఆమోదించడమైనది.తదుపరి 15 శాఖల అధికారులు వారి శాఖల ప్రగతి వివరించడమైనది. ఈ సమావేశమునందు పరిషత్ సభ్యులు, వివిధ గ్రామసర్పంచులు మరియు ఎంపిడిఓ కె.హిమామహేశ్వరి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మేనేజర్‌పై చర్యలకై ఫిర్యాదు

- వాస్తు పేరుతో మున్సిపాలిటీని మూసేస్తున్నారని ఆరోపణ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వాస్తు పేరుతో మున్సిపల్ కార్యాలయానికి తరచూ తలుపులు వేస్తున్న మున్సిపల్ మేనేజర్ కడియాల హరిమోహన్ పై కౌన్సిల్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం అతన్ని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని చైర్పర్సన్ గండేపల్లి సూర్యావతికి వినతిపత్రం సమర్పించారు. గత కౌన్సిల్లో మేనేజర్ పై అనేక ఆరోపణలతో హెచ్చరించినప్పటికీ అతను పనితీరు బాలేదని, కౌన్సిల్ సభ్యులను కార్యాలయ సిబ్బందిని తరచూ వేధింపులకు గురి చేస్తున్నారని కౌన్సిలర్లు సోమ రౌతు లలితాదేవి, అల్లవరపు నగేష్, బోను దేవా, మరి కొంతమంది సభ్యులు తీవ్ర ఆరోపణలు చేశారు. మేనేజర్ ను ఎవరికైనా డాక్టర్లకు చూపించాలని, ప్రతి సెక్షన్లో బోర్డులు పెట్టడమే కాకుండా కార్యాలయం గేట్లు వేయడం తరచూ చేస్తుండటం సరికాదని, కౌన్సిల్ సభ్యులు ప్రజలు కార్యాలయానికి వివిధ సమస్యలపై రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కమిషనర్ పి.రాజు మాట్లాడుతూ... కార్యాలయానికి తరచూ తలుపులు వేయడం సరికాదని మేనేజర్‌కి సూచించినప్పటికీ వీధి పోటు, రోడ్డు పోటు అనే సాకుతో తలుపులు వేస్తున్నారని, మేనేజర్ తీరు మారటం లేదని కౌన్సిల్ సభ్యులకు తెలిపారు. దీంతో కౌన్సిల్ సభ్యులందరూ సంతకాలతో కూడిన ఫిర్యాదు ను చైర్పర్సన్‌కు అందజేశారు. తక్షణం మేనేజర్ ను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఏజెన్సీకి ఆర్టీసీ బస్సు సర్వీసులు రద్దు

- డిపో మేనేజర్ జీవి సత్యనారాయణ




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ రూట్లలో నడుస్తున్న ఆర్టీసీ బస్సులను ఆదివారం రద్దు చేస్తున్నట్లు ఏలేశ్వరం డిపో మేనేజర్ జీవి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మావోయిస్టులు ఏజెన్సీ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు వైరామవరం, నర్సీపట్నం, తాళ్లపాలెం, రేవళ్లు రూట్లలో నడిపే ఆర్టీసీ బస్సు సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రయాణికులు విషయాన్ని గ్రహించి ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాల్సిందిగా ఆయన కోరారు..

# ప్రథమ చికిత్స సర్టిఫికేట్ కోర్స్ శిక్షణ ముగింపు




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ చికిత్స పై శనివారం శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు 6 రోజుల సర్టిఫికేట్ కోర్స్ శిక్షణ శిభిరాన్ని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ కె వేంకటేశ్వర రావు శని వారం ముగించారు. డా.యన్,సి పరాసర, స్టేట్ లెవెల్ మెడికల్ ఆఫీసర్ కాకినాడ శిక్షకులుగా వ్యవహరించారు. శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రథమ చికిత్సలయిన కట్లు కట్టడము, రక్తము పోకుండా ఆపడము, ఊపిరి ఆడడము కష్టముగా ఉన్నప్పుడు కుత్రిమ శ్వాస ఇవ్వడము, ప్రాణాన్ని నిలపడము,ఉన్న గాయాన్ని ఎక్కువవకుండా చూడడము.బాధ నుండి బయటపడడానికి సహాయము చేయడము, రోడ్డు ప్రమాదములో గాయపడ్డ సమయమందు ఎటువంటి సహాయం అందించాలి అనే అంశాలు శిక్షణ కాలంలో నేర్పించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి, డా.ప్రయాగ మూర్తి ప్రగడ, కె.సురేశ్, డా.మదీనా కన్వెనర్స్‌గా వ్యవహరించారు. 60 మంది విద్యార్థులకు రెడ్ క్రాస్ సొసైటి నుంచి సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు వి.రామా రావు డా.శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా.బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నుంచి చైతన్య అధ్యాపకేతర సిబ్బంది,సత్యనారాయణ, ధర్మ రాజు, దివ్య,రామలక్ష్మి కమల, కళావతి, విద్యార్ధిని విద్యార్దులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు పోలీసులు నోటీసులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రజాప్రతినిధులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఆదివారం మావోయిస్టులు బంద్కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులకు పోలీసులు శనివారం నోటీసులు ఇచ్చారు. ఆదివారం ప్రజాప్రతినిధులు ఇల్లు విడిచి ఎక్కడికి వెళ్ళరాదని వారికి చెందిన వాహనాలు సురక్షితంగా ఉంచుకోవాలని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు వెళ్ళరాదని అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే తమకు సమాచారం ఇచ్చి వివరాలు ఇవ్వాలన్నారు. ప్రజా ప్రతినిధులు కదలికలు ఎప్పటికప్పుడు పోలీసులకు తెలియపర చాలన్నారు. ఎంపీపీ గోమ్ము వెంకటలక్ష్మికి రాజవొమ్మంగి పోలీస్ హౌస్ ఆఫీసర్ నోటీసులు ఇచ్చారు.

# డిసెంబర్ 5న మెగా పేరెంట్ - టీచర్‌మీటింగ్‌కు ఘనంగా ఏర్పాట్లు

## - మంత్రి కందుల దుర్గేష్




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో డిసెంబర్ 5న విద్యాశాఖ ఆధ్వర్యంలో 956 పాఠశాలల్లో "మెగా పేరెంట్-టీచర్ మీటింగ్" నిర్వహిస్తున్నట్లు,అందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోం దని జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తో కలిసి విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం కార్యక్రమంలో జిల్లా మొత్తం 93,399 మంది విద్యార్థులు, 2,00,000 మందికి పైగా తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు."డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను ఒక వేదికపైకి తీసుకువచ్చి, పాఠశాల -సమాజ అనుసంధానాన్ని మరింత బలపరిచేలా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాలల విద్యాప్రమాణాల పెంపు,తల్లిదండ్రుల భాగస్వామ్యం మరింత విస్తరించడం సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, ప్రాజెక్టుల ప్రదర్శనలు, ప్రత్యేక ఆహార కార్యక్రమాలు విద్యార్థుల అభ్యసనాన్ని బలపరిస్తాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాల ఈ కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ, తరగతి ఉపాధ్యా యులతో వ్యక్తిగత అంచనా చర్చలు, విద్యార్థుల క్రీడా కిట్లు, జాదూ పితారా కిట్లు, సైన్స్ ప్రాజెక్టులు, ఇన్‌స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామీజ సభ్యులు మరియు పూర్వ విద్యార్థులు ప్రతిభావంతమైన పాల్గొనవలసిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

## - వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించు కోవడం జరిగింది.ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,27,770/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.58,1 38/-లు, కేశఖండన ద్వారా రూ.7,280/-, తులాభారం ద్వారా రూ.300/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.16,845/- మొత్తం రూ.2,10, 333/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహెూర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, మరియు ధర్మకర్తలు, వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో మహిళలను వేధిస్తున్న సిఐటియు సంఘ ప్రతినిధిపై చర్యలు తీసుకోవాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్సగా అధిక శాతం మహిళలే పని చేస్తున్నారు. మహిళల స్థితిగతులు తెలుసుకొని వారిని ఎంపిక చేసుకొని ఫోన్ల ద్వారా కామ వాంఛ తీర్చాలని లైంగిక వేధింపులకు గురి చేస్తున్న సిఐటియు ప్రజా సంఘం అధ్యక్షుడు ధర్మాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు.శనివారం ఉదయం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు తెలుసుకు నేందుకు అధ్యక్షులు తోకల ప్రసాద్ ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి సమస్యను అడిగి తెలుసుకోగా మహిళల సెక్యూరిటీ గార్డ్సపై జరుగుతున్న వేధింపులు బయటపడ్డాయని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్సగా అధిక శాతం మహిళలే పనిచేస్తున్నారని, పి.ఎఫ్ ఖాతాలు ఎకౌంట్లో పడేలా చేస్తామని ఆసుపత్రిలో డబ్బులు వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకపోతే విధుల నుండి నిలుపుదల చేస్తామని బెదిరింపులు చేస్తున్నారని, కామ వాంఛను కోరికలు తీర్చాలని ఫుల్లుగా మద్యం సేవించి నెల రోజులుగా ఫోన్లు ద్వారా మహిళలని బెదిరిస్తున్నారని, మహిళను లైంగిక వేధిస్తున్న ధర్మాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రసాద్ అన్నారు. రక్షణ కాస్తున్న మహిళలకే రక్షణ కరువైందని పిఎఫ్ ఖాతాలో జమ చేస్తామని 500 రూపాయలు వసూలు చేశారని, ఖాతాలో జమ అయినందుకు 1000 రూపాయలు ఫోన్ చెయ్ చేయాలని బెదిరిస్తున్నారని, లేదంటే విధులకు నిలుపుదల చేస్తామని సిఐటియుగా వార్నింగ్ ఇస్తున్నారని ఆయన అన్నారు. మహిళను వేధింపులు గురి చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ప్రసాదన్నారు.

అనంతరం ఆసుపత్రి సూపర్డెంట్‌కి, కాంట్రాక్టర్‌కి సెక్యూరిటీ గార్డ్ బంధువులు, యూనియన్ ఆధ్వర్యంలో ఫిర్యాదులు తెలియజేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కె.వి.రామ య్య, ప్రధాన కార్యదర్శి ఎన్.అనిల్ కుమార్,కాటూరిరాజు ,ఏ.లావా,కే.లక్ష్మి, అప్పారావు, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేసేందుకే రైతన్న మీకోసం కార్యక్రమం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రైతులను రాజును చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టారని ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి అన్నారు. ఏలేశ్వరం మండలం సిరిపురం, పేరవరం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఏ వి రాజేష్, మండల ఉద్యానవన శాఖ అధికారి కె దివ్య శ్రీ ల ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు జరిగాయి. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు శ్ గొల్లపల్లి నరసింహమూర్తి విచ్చేశారు . గ్రామ నాయకులతో కలిసి గ్రామ రైతుల ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను రాబోయే ఐదు సంవత్సరాలలో రైతునే రాజుగా చేయడానికి సంకల్పం చేసుకున్నారని దానిలో భాగంగా ఐదు ప్రధాన అంశాలను గూర్చి ఈ రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రోసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, యంత్ర పరికరాలు, డ్రోన్స్, సూక్ష్మ నీటి పారుదలకు సంబంధించి డ్రిప్, స్పింకర్ పైపులను అందజేయడం జరుగుతుందని, అలాగే ఏపీ ఎయిమ్స్ రైతు యాప్ ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రైతులు ఈ యాప్ లో రిజిస్ట్రేషన్ అవ్వడం ద్వారా ప్రస్తుత వాతావరణ పరిస్థితి, మార్కెట్ కి సంబంధించిన ధరలు, ముందస్తు చీడపీడల పరిస్థితి, పంటనమోదు వివరాలు, పంట నష్టం వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చున్నారు. ఇతర వ్యవసాయ ఆధారిత వీడియోలు వీక్షించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలని తద్వారా తమ పంటలకు నాణ్యమైన దిగుబడితో పాటుగా ఇంటర్నేషనల్ స్థాయి గుర్తింపు రావడంతో ఆర్థికంగా మరింత బలపడవచ్చని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు జోతుల పెద్దబాబు ,ధనేకుల రామకృష్ణ,సంగన ప్రభుజీ ,ధనేకుల అదృష్ట దీపుడు.కాళ్ల శ్రీను,జార్జ్,హారేరాం పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండల న్యాయ సేవాధికార సంస్థ, ఛైర్మన్, జ్యుడిషయల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, యం.మురళి గంగాధరరావు ఆధ్వర్యంలో శనివారం రంపచోడవరం మండలం నల్లగొండ గ్రామంలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, హాస్టల్‌ను సందర్శించి, అనంతరం న్యాయ అవగాహన సదస్సును నిర్వహించి రాజ్యాంగ అవతరణ దాని యొక్క విలువలు, గొప్పతనం, ప్రాథమిక విధులు, బాలికలకు బాల్య వివాహ చట్టలపైనా, బాల కార్మిక చట్టాలు, పోక్సో చట్టం, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రైబల్ చట్టాలుపైన అవగాహన కల్పించారు. అంతేకాకుండా విద్య హక్కుల చట్టాలపైనా వారికి అర్థమయ్యే రీతిలో తెలియజేసారు. బాలలు వారి జీవితానికి పునాది ఇప్పటి నుండే వేసుకోవాలని బాలలు ఇపుడు అన్ని రంగాలలోను రాణిస్తున్నారని దానికి తగు విధంగా కష్టపడాలని తెలియజేసారు. నేటి బాలలే రేపటి పౌరులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు టి.వీరబాబు, చుక్క సంతోష్ కుమార్, ధర్ముల లక్ష్మి నారాయణ, కోర్ట్ సూపరింటెండెంట్ నాగభూ షణం, పాఠశాల అధ్యాపకురాలు ఇతర ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాలుగొన్నారు. జడ్జి మురళి గంగాధర రావు విద్యార్థులతో మాట్లడుతూ హాస్టల్లో వారి యొక్క ఇబ్బందులను అవసరాలను గూర్చి తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యంతో తరగతి గదులు శుభ్రత వారి యొక్క ఆహార విషయాలలో శ్రద్ధ చూపించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు ఆరోగ్యం చదువుపైన శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాల యాజమాన్యంపై పాఠశాల తరగతి గదులు హాస్టల్ నిర్వహణపై అసహనం వ్యక్తం చేసారు. బాలికలకు తగిన సదుపాయాలు లేవని, కనీస అవసరాలైన టాయిలెట్స్, క్లాస్ రూమ్ మరియు హాస్టల్ గదులు, భోజనశాల, పాఠశాల బిల్డింగ్ కండిషన్ అస్సలు బాలేదని తెలిపారు. దానికి మరమ్మతులు చేయవలసిన అవసరం ఎంతయినా ఉందని అన్నారు.

# నిడదవోలు మున్సిపాలిటీకి “స్పెషల్ గ్రేడ్” హోదా

- నిడదవోలు పురపాలక సంఘాన్ని ‘స్పెషల్ గ్రేడ్’గా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- గత మూడేళ్ల ఆదాయం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం.. మంత్రి కందుల దుర్గేష్ హర్షం
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** నిడదవోలు పురపాలక సంఘం చరిత్రలో మరో కీలక మైలురాయి దాటింది. గత మూడేళ్లుగా మున్సిపాలిటీకి పెరిగిన ఆదాయం, ఇతర అభివృద్ధి ప్రమాణాలను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, నిడదవోలును ‘గ్రేడ్–2’ నుంచి ‘స్పెషల్ గ్రేడ్’ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ జీవోలో పేర్కొన్నారు.

–వజ్రోత్సవ వేళ వరించిన వరం – నిలబెట్టుకున్న మాట:

నిడదవోలు మున్సిపాలిటీ ఆవిర్భవించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రస్తుతం నిడదవోలు పట్టణంలో వజ్రోత్సవ (డైమండ్ జూబ్లీ) వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ గారి దృష్టికి, స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మున్సిపాలిటీ హోదాను గ్రేడ్ 2 నుండి గ్రేడ్ 1 కి మార్చాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి నారాయణ, వజ్రోత్సవ వేడుకలు పూర్తయ్యేలోగా (నవంబర్ 28 సాయంత్రం నాటికి) హోదా పెంపుపై ఉత్తర్వులు జారీ చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, నిర్ణీత సమయంలోనే ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల మంత్రి కందుల దుర్గేష్, నిడదవోలు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిడదవోలు అభివృద్ధికి బాటలు వేస్తూ స్పెషల్ గ్రేడ్ హోదా కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురపాలక శాఖ మంత్రి నారాయణకు నిడదవోలు ప్రజల తరఫున మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే ఉత్తర్వుల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీని కూడా గ్రేడ్–2 నుంచి గ్రేడ్–1కు పెంచుతున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

## విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు సన్మానం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించిన క్విజ్, ఎలెక్టుషన్ పోటీల్లో రావులపాడు హైస్కూల్ విద్యార్థులు ఎస్.షర్మిల,యం.పూజిత లను జాయింట్ కలెక్టర్ నిషాంతి జిల్లా విద్యాశాఖధిఖారి సలీం చేతులు మీదుగా షీల్డ్, సర్టిఫికెట్ తీసుకుని పాఠశాలకు మరియు గ్రామానికి పంచి పెరు తెచ్చారు అని రావులపాలెం గ్రామ పెద్దలు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కనికిరెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త, సోషల్ ఆక్టివిట్ తేజరెడ్డి, మరొక పారిశ్రామిక వేత్త నరేష్ రెడ్డి, రావులపాడు సర్పంచ్ సత్యదేవి బాబ్జి, మండల విద్యాశాఖధికారి శ్రీనివాస్ రాజు, గ్రామ పెద్దలు పెచ్చెటి చిన్నారావు శుక్రవారం రావులపాడు పాఠశాల ఆవరణలో విద్యార్థులను షీల్డ్, దుశ్శాలువుతో సన్మానించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదనరావు, గైడ్ టీచర్ కె.వి.శేఖర్ కూడా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఇరువురును ఆదర్శంగా తీసుకుని మరెన్నో పోటీల్లో అవార్డులు సాధించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ కిషోర్, ఎంపీటీసీ ఆశ కిషోర్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పంచాయతీల పరిధిలోని ఖాళీ భూముల్లో హార్టికల్చర్ వ్యవసాయ సాగుపై ప్రతిపాదనలు తయారు చేయండి

- అధికారులతో ఎంపీడీవో సత్య హరికృష్ణ రెడ్డి



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రతి పంచాయతీ పరిధిలోని ఖాళీ భూములులలో హార్టికల్చర్ సాగుపై ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధం అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్య హరి కృష్ణారెడ్డి అధ్యక్షతన మండల స్థాయి ఉపాధి హామీ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026, 27 సంవత్సరాలకు గాను ప్రతి పంచాయతీలో కాళీ భూములలో హార్టికల్చర్ సాగుపై సంబంధిత అధికారులను కలుపుకొని ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. అలాగే ఉద్యాన శాఖ ద్వారా అందుబాటులో ఉన్న ఎస్సీ, ఎస్టి పథకాలు మామిడి, జీడి మామిడి, జామ, పూల సాగు, 40 శాతం రాయితీలు ఉద్యాన యాంత్రీకరణ ఎస్సీ రైతులకు పవర్ స్ప్రేయర్, పవర్ విడర్, బ్రష్ కట్టర్, 50% రైతులు ఉన్నవి లబ్ధి దారులను గుర్తించి తెలియపరచవలసిన అవసరం ఉందని రైతు సేవా సిబ్బందికి మ్యాన్ రేస్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారిని శ్రీవల్లి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో ఎం ఆర్ కృష్ణంరాజు, సిబ్బంది, హార్టికల్చర్ అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టర్ ప్రెజెంటేషన్ మరియు రంగోలి




**చింతూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పోస్టర్ ప్రజెంటేషన్ మరియు రంగోలి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్.శేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించడం, అపోహలను తొలగించడం మరియు బాధితులకు సామాజిక మద్దతు తెలపడం లక్ష్యంగా యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో పోస్టర్ ప్రజెంటేషన్, ముగ్గుల పోటీలు, వక్తృత్వ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ ఎమ్.నాగ మోహన్ రావు, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.సాయికుమార్, జి.వెంకటరావు, జి.హారతి, బి.శ్రీనివాస రావు, ఆర్.మౌనిక, ఎన్.ఆనంద్, కె.లక్ష్మి ప్రసన్న కుమారి, ఆర్.కిరణ్మయి, కె.కీర్తి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో... విద్యా వ్యవస్థ

- విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి
- భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్



**పిఠాపురం, మేజర్ న్యూస్:** విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా 30 వ మహాసభలు పిఠాపురం పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఆర్.టి.సి కాంప్లెక్స్ నుండి ఉప్పాడ బస్ స్టాండ్ సెంటర్ వరుకు విద్యార్థులతో కలిసి శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షురాలు జి.చిన్ని అధ్యక్షత స్థానిక ఉప్పాడ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... కేంద్రం ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద విధనాలు అమలు చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని, ఎల్ ఓసిఎఫ్ విధానాలు ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం తొలగించి, అశాస్త్రీయ భావాలు చొప్పిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం భుజాన వేసుకుని అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల, రాష్ట్రంలో 3,4,5 తరగతులను విలీనం పేరుతో, మోడల్ పేరుతో పాఠశాలను విలీనం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో ఉన్న సమస్యలను అడిగేటువంటి విద్యార్థి సంఘాలను విద్యాసంస్థల్లోకి అనుమతించబోమని ఇచ్చినటువంటి ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఉచిత విద్య హామీని అమలు చేయడం లేదని, పీజీ విద్యార్థులకు గుదిబండగా ఉన్న జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.6400 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, విద్యాసంస్థల్లో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగ సూరిబాబు మాట్లాడుతూ... జిల్లాలో విద్యారంగ సమస్యల కోసం పట్టించుకోని డిప్యూటీ సీఎం రాష్ట్రంలో ఉన్న సమస్యలు అన్నిటిని నేనే పరిష్కారం చేస్తున్నానని చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. పిఠాపురం ఆర్ఆర్బీ హెచ్ ఆర్ జూనియర్ కళాశాల భవనాలు మీద పడిపోతాయని భయంతో విద్యార్థులు బిక్కుబిక్కుమని క్లాసులకు హాజరవుతున్నారని, నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండలం కార్యదర్శి కె.సిద్దు సభను ముగింపు పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయిత్, అమృత,నాని, సంతోష్ , జైరామ్, వడ్డి కాసులు, మండల నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

## భాష్యం బ్లూమ్స్‌లో ఘనంగా స్పోర్ట్స్ డే



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట – కాకినాడ ఏడిబి రోడ్ లో గల భాష్యం బ్లూమ్స్ స్కూల్లో శనివారం ఘనంగా స్పోర్ట్స్ మీట్ జరిగింది. ఈ మీట్ కు ముఖ్య అతిథిగా పెద్దాపురం డిఎస్పి డి. శ్రీహరిరాజు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఇలా మాట్లాడారు. బాల్యం నుండే మానసిక వికాసం పొందాలంటే శారీరక వికాసం, శారీరక వ్యాయామం అవసరం. అప్పుడే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలకు చేసుకుంటాడు. ఇలా చేయడంలో భాష్యం ఎప్పుడూ ముందుంటుందని అభివర్ణించారు. ఆటలలో భాగంగా హార్డ్ రేస్, సాక్షి రేస్, హప్ రేస్, షాట్ పుట్, ఆర్చరీ, రిలే రేస్, మొదలైన ఆటలు ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డిఎస్పి శ్రీహరి రాజు జోనల్ ఇంచార్జ్ వి. గోవిందరాజు, ప్రిన్సిపాల్ ధ్రువీణ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట





- రైతే రాజు సంక్షేమ పథకాలతో భరోసా
- తణుకువాడ, శలపాకలో రైతన్నా మీకోసం.
- పంచ సూత్రాలతో రైతుల ఆర్థిక ప్రగతి
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల

ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహిస్తూ, రైతుల సంక్షేమాన్ని తమ విధానాలలో ప్రధానంగా ఉంచింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రైతులు వెన్నెముకని వారిని రాజు స్థానంలో చూడాలనేది ప్రభుత్వ ఆశయమని అదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని, ఈ లక్ష్య సాధనలో భాగంగా రసాయన ఎరువులు పురుగుమందులపై ఆధారపడకుండా సేంద్రియ జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ పద్ధతులను ప్రోత్సహిస్తున్నారని కూటమి పార్టీల సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ అన్నారు. శనివారం కాజులూరు మండలం తణుకువాడ, శలపాకలలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఇరువురు పాల్గొని రైతులతో వారి సమస్యలు వాటి పరిష్కారాలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై వివరాలు అందించి..వందలాది మంది రైతులతో సుమారు రెండు గంటల సేపు కార్యక్రమం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

**కాజులూరు,మేజర్‌న్యూస్:** కూటమిప్రభుత్వ హయాంలో రైతేరాజని, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం, ప్రకృతి సేద్యానికి ప్రభుత్వ ప్రోత్సాహం ఆధునిక పద్ధతుల ద్వారా ప్రకృతిసేద్యాన్ని తమప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,ఎఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్‌లు పేర్కొన్నారు. శనివారం కాజులూరు మండలం తణుకువాడ, శలపాకలోజరిగిన రైతన్నా..మీకోసం కార్యక్రమంలో ఇరువురుపాల్గొని అన్నదాతలతో మాట్లాడారు .వ్యవసాయ అధికారులతో కలిసి రైతన్నా మీకోసం కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాలతో అన్నదాతలకు అండగా నిలవడానికి రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక లాభాలు వచ్చే పంటలను సాగుచేసి రైతులు ఆర్థికంగా పురోగతి చెందాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన పెంచుకుని ఆదిశగా పంటలను సాగుచేస్తే మేలు చేకూరుతుందన్నారు. సేంద్రీయ వ్యవసాయంతో భూసార పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం కూడా లభిస్తుందని అన్నారు. వ్యవసాయాధికారులు సూచించిన విషయాలను జాగ్రత్తగా పాటించి వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలన్నారు.పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం కింద రెండు విడతల్లో పీఎం కిసాన్ పథకంతో కలిపి ఇప్పటికే రూ.14వేలు అందించడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో కేవలం రూ.13,500 మాత్రమే ఇచ్చి జగన్ ఇచ్చినమాట తప్పారని గుర్తు చేశారు. ఎఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడంలో కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపారు. అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతు రాజుగా మార్చాలన్న సంకల్పంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ దడాల నాగార్జున, తణుకువాడ పిఎసిఎస్ చైర్మన్ పితాని సతీష్, ఒల్లు అర్జున్ రావు, పితాని వీరభద్రరావు, గుత్తుల బుల్లి రాజు, చుండ్రు వీర్రాజు చౌదరి, తాడి మాచారెడ్డి, శలపాక సర్పంచ్ పోతుల గనిరాజు, పోతురాజు భీమరావు, మాధవరపు చినబాబు, కామిరెడ్డి చక్రరావు, గొల్ల శ్రీను,పలివెలరాజు,రెడ్డి శేషారావు, అంగర కృష్ణనక్క శ్రీను, టి.రామారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలుగా "తోసుకు" వస్తున్నారు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఎక్కడ ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయడం తప్పనిసరి. క్షతగాత్రులను తక్షణ సాయం అందించడానికి ఏర్పాటు చేసిన ఈ అంబులెన్స్ రిపేర్లతో కదిలే పరిస్థితి లేకుంటే ఎవరికి చెప్పుకోవాలి. వాహనం అన్నాక అప్పుడప్పుడు ఇలా ఆగడం సహజమే కదా అనవచ్చు. అయితే ఇంత ఎమర్జెన్సీ అంబులెన్స్ వాహనానికి సమస్య వస్తే వారం లేదా పది రోజుల్లో పరిష్కారించాలి. అయితే రావులపాలెం అంబులెన్స్ గత రెండు నెలలుగా బ్యాటరీ అయిపోవడంతో ఇలాగే తోయాల్సి వస్తుంది. అత్యవసరంగా రావాలని ఎవరైనా ఫోన్ చేస్తే చుట్టుపక్కల వారిని పోగేసి ఇలా తోస్తూ అంబులెన్స్ ను స్టార్ట్ చేస్తున్నారు. వ్యవస్థలో సమస్యలు రాకుండా ఉండవు. కాని ఇటువంటి అత్యవసర వాటికి సమస్యలు వస్తే పరిష్కరించడంలో జాప్యం ఏమాత్రం సమంజసం కాదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం ఈ అంబులెన్స్‌కు బ్యాటరీ సౌకర్యం కల్పించి సకాలంలో ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మానవతావాది వైకుంఠరావుకు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

- కేంద్రమంత్రి రాందాస్ అథవాలే చేతులు మీదుగా అవార్డు ప్రదానం

**అన్నవరం, మేజర్ న్యూస్ :** మానవతావాది వై.వైకుంఠరావు (వైకుంఠం)కు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు -2025 దక్కింది. శనివారం న్యూఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి రాందాస్ అథవాలే చేతులు మీదుగా వైకుంఠం అవార్డును అందుకున్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశంలో స్వేచ్ఛ, సమానత్వం కోసం పాటుపడేవారికి అవార్డులు అందించింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుంచి కాకినాడ జిల్లా పెద్దాపురం గ్రామానికి చెందిన వై.వైకుంఠరావును అవార్డుకు ఎంపిక చేసింది. "గాస్పల్ మినిస్ట్రీస్" అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా వైకుంఠం అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. అలాగే, రాకడవారి వృద్ధాశ్రమం నెల కొల్పి అనాథలైన వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. తరచూ అన్నదానాలు నిర్వహించడం,పేదలకుదుస్తులు అందజేస్తుంటారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడుతుంటారు. వైకుంఠం



సేవలకు గుర్తింపుగా అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డుకు ఎంపిక చేసింది.

తెలుగు రాష్ట్రాల నుంచి ఈ అవార్డుకు వైకుంఠం ఒక్కరే ఎంపిక కావడం గమనార్హం. అవార్డు దక్కిన సందర్భంగా వైకుంఠరావు మీడియాతో మాట్లాడారు. అవార్డు తనలోని సేవాభావాన్ని మరింత ఝుళిపించిందని తెలి పారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తానని చెప్పారు.

# పీరమల్ ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్‌లో విస్తరణ

- 2028 ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం రూ.1.5 లక్షల కోట్ల ఎయుఎం లక్ష్యం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన విస్తరణను ప్రకటించింది. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.1.5 లక్షల కోట్ల ఎయుఎం సాధించడం కంపెనీ లక్ష్యం. కంపెనీ యొక్క గృహ రుణాలు మరియు ఎంఎస్ఎంఈ ఉత్పత్తుల కోసం రాష్ట్రం అత్యంత ముఖ్యమైన మార్కెట్‌గా కొనసాగుతోంది. 38,000 మందికి పైగా కస్టమర్లకు సేవలందిస్తున్న 30 బ్రాంచ్‌లు సహా రాష్ట్రవ్యాప్తంగా వైజాగ్, విజయవాడ, రాజమండ్రి, కర్నూలు వంటి నగరాల్లో విస్తరించిన 27 బ్రాంచ్‌ల నెట్‌వర్క్ ఈ లోన్ పోర్ట్‌ఫోలియోను సమర్థంగా నిర్వహిస్తోంది. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల కోసం డిమాండ్ మరింత బలంగా ఉంది.

కంపెనీ తన ప్రధాన ప్రచార కార్యక్రమం "హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖ్తే హై (మేము పేపర్ కంటే ఎక్కువ మంచి ఉద్దేశం చూస్తాము)" తాజా దశను కూడా ఆవిష్కరించింది. భారత్ అంతటా కుటుంబాలు మరియు చిన్న వ్యాపారుల కోరికలు, ఎదగాలనే ఆశయాలను ప్రతిబింబించే మూడు కొత్త ఫిల్మ్‌లు ఇందులో భాగంగా ఉన్నాయి.పీరమల్ ఫైనాన్స్ రిటైల్ ఎయుఎం ఇప్పటికే రూ.75,000 కోట్లు దాటింది. ఇది నాలుగు సంవత్సరాల్లో మూడున్నర రెట్లు వృద్ధిని నమోదు చేసింది. 2026 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.1,00,000 కోట్లను దాటాలనే లక్ష్యంతో కంపెనీ ముందుకు సాగుతోంది. పండుగ కాలంలో రిటైల్ రుణ పంపిణీలు 45 శాతం పెరిగాయి. సబ్-అర్బన్ మార్కెట్ల నుండి గృహ, వ్యక్తిగత మరియు వ్యాపార రుణాల కోసం పెరిగిన డిమాండ్ వల్ల ఇది సాధ్యమైంది. ఎఫ్‌వై26 ప్రథమార్థంలో కూడా 32 శాతం వృద్ధిని నమోదు చేసింది. డిజిటల్ పరిష్కారాలు మరియు వ్యక్తిగత సేవల సమపాళ్ల సమ్మేళనమైన "హై-టెక్, హై-టచ్" మోడల్ ద్వారా కంపెనీ విస్తరణ కొనసాగుతోంది.

జగదీప్ మల్లారెడ్డి, సీఈవో - రిటైల్ లెండింగ్, పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ మాట్లాడుతూ "భారతదేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఎన్‌బీఎఫ్‌సీలలో ఒకటిగా, మా రిటైల్ ఫ్రాంచైజీ విస్తృతంగా బలపడుతోంది. ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో విస్తృత అవకాశాలు కనిపిస్తున్నాయి. సెమీ-అర్బన్ మరియు కొత్తగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు మా వృద్ధిని నడిపిస్తున్నాయి. సాంప్రదాయ పేపర్‌వర్క్ లేని కస్టమర్లకూ సరళమైన, పారదర్శకమైన, నమ్మదగిన క్రెడిట్ పరిష్కారాలను అందించడం మా లక్ష్యం. మా హై-టెక్, హై-టచ్ మోడల్ ద్వారా కస్టమర్లతో మా అనుబంధం బలపడుతోంది. వారికి నిజంగా అవసరమైన సేవలను అందించడానికి ఇది దోహదపడుతోంది" అన్నారు.

అరవింద్ అయ్యర్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్, మాట్లాడుతూ "ఈ కొత్త 'నీయత్ (మంచి ఉద్దేశం)' అధ్యాయం ద్వారా, మా బ్రాంచ్‌లలో ప్రతిరోజూ చూసే నిజ జీవిత కథలను ముందుకు తీసుకువస్తున్నాం. కుటుంబాలు, చిన్న వ్యాపారులు - వీరంతా తమ జీవితాల్లో ముందుకు సాగాలనే గొప్ప ఆశయాలతో మమ్మల్ని సంప్రదిస్తుంటారు. వారి నిజాయితీ, ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని ఈ కథలు ప్రతిబింబిస్తాయి. కస్టమర్లతో దాపరికం లేని సంభాషణ, వారి అవసరాల గురించిన అవగాహన, వారికి ముందడుగు వేయడంలో సహాయపడే పరిష్కారాలు అందించడం - మా దృష్టిలో ఇది అత్యంత ముఖ్యమైనది" అని తెలిపారు.పీరమల్ ఫైనాన్స్ ఇటీవలే 2025 నవంబర్ 7న ఎన్ఎస్ఈ మరియు బీఎస్ఈలపై లిస్టింగ్ అయింది. దేశవ్యాప్తంగా 13,000 పిన్‌కోడ్‌లలో 517 బ్రాంచ్‌ల ద్వారా 428 నగరాల్లో 5.2 మిలియన్ కస్టమర్లకు సేవలు అందిస్తోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో రూ. 49,000 కోట్లుగా ఉన్న కన్సాలిడేటెడ్ ఎయుఎం, 2026 ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికం నాటికి రూ.91,477 కోట్లకు పెరిగి దాదాపు రెట్టింపు అయింది. మొత్తం బిజినెస్ పోర్ట్ ఫోలియోలో రిటైల్ వాటా 82 శాతం కంటే ఎక్కువగా ఉంది.అండర్‌రైటింగ్, కలెక్షన్స్, కస్టమర్ అనుభవం వంటి విభాగాల్లో బలాన్ని పెంచేందుకు కంపెనీ 45కి పైగా ఎఐ (కృత్రిమ మేధ) మోడళ్లను ఉపయోగిస్తోంది. అధికారిక క్రెడిట్ హిస్టరీ లేని కస్టమర్లకూ రుణాలు అందించేందుకు ఈ టెక్నాలజీ దోహదపడుతోంది.

## బొర్రా శివయ్యకు జెఎన్టీయుకె 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ'



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు బొర్రా శివయ్య సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. బొర్రా శివయ్యకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది.బొర్రా శివయ్య సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'స్కేలబుల్ అండ్ ఎఫిషియంట్ ఫ్రీక్వెంట్ ఐటమ్‌సెట్ మైనింగ్ ఆల్గోరిథమ్స్ ఫర్ బిగ్ డేటా'ను విజయనగరంలోని జెఎన్‌టియు-జివి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విజయనగరం (యుసిఇవి) లోని సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.ఆర్.రాజేశ్వర రావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# కౌన్సిల్ వైఖరి వల్ల కోటి 45 లక్షల అభివృద్ధి పనులకు ఆటంకం

**– మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** అధికార పార్టీ కౌన్సిలర్లు తరచూ కౌన్సిల్ సమావేశాలకు వాక్ అవుట్ చేసి ఆటంకం కలిగించడం వల్ల పట్టణంలో జరగాల్సిన కోటి 45 లక్షల రూపాయలు సంబంధించిన అభివృద్ధి పనులకు ఆటంకం కలుగు తుందని మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కౌన్సిల్ సమావేశం జరగాల్సి ఉండగా సభ్యులు హాజరుకాని కారణంగా చైర్ పర్సన్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేశారు గత 6 నెలలుగా మున్సిపల్ చైర్ పర్సన్ మీద అధికార పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రకటించడంతో హైకోర్టు నుండి స్టే తెచ్చుకుని చైర్ పర్సన్‌గా కొనసాగుతున్నారు వైసిపి కౌన్సిలర్లు వెంటనే చైర్పర్సన్ రాజీనామా చేయాలని ఆందోళన చేస్తున్నారు అయితే హైకోర్టులో అధికార పార్టీ కౌన్సిలర్లకు చుక్కెదురు కావడంతో మున్సిపల్ చైర్ పర్సన్‌గా అరుణ కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రతినెల కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అభివృద్ధి పనులు ఆమోదించాల్సి ఉన్నది అధికార పార్టీ కౌన్సిలర్లు సమావేశాలుకు తరచూ వాయిదా పడుతూ వస్తున్నవి రెండు నెలల పాటు సమావేశాలకు రాకుండా 3 వ సమావేశానికి హాజరై సంతకాలు పెట్టి పోతున్నారు ఈ నేపథ్యంలో పట్టణంలో గత ఆరు నెలలుగా 1 కోటి 45 లక్షలు అభివృద్ధి పనులు కౌన్సిల్ ఆమోదించాల్సి ఉంది. దీనిలో మేజర్ రోడ్లు డ్రైన్లు ఫిల్టర్ బెడ్ కు సంబంధించిన వాటర్ వర్కులు ఉన్నవి శనివారం కౌన్సిల్ సమావేశానికి అధికార అధికార పార్టీకి సంబంధించిన కౌన్సిలర్లు నేతల హరిబాబు పిట్ట సత్యనారాయణ, టిడిపి కి చెందిన బలుసు వాసు జి విజయ లక్ష్మి పిల్లాడి సత్య వతి సమావేశానికి సంబంధించిన పుస్తకంలో సంతకాలు చేశారు.

**–వైసిపి కౌన్సిలర్లు నన్ను మానసికంగా వేధిస్తున్నారు : మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ కృష్ణమూర్తి**

వైసిపి పార్టీకి చెందిన కౌన్సిలర్లు తనను మానసిక ఆందోళన గురి చేస్తున్నారని మున్సిపల్ చైర్పర్సన్ అరుణ కృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జరగాల్సిన కౌన్సిల్ సమావేశానికి సభ్యులు గైర్హాజరు కావడంతో వైసీపీ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు తెలుగుదేశానికి సంబంధించిన ముగ్గురు గురు కౌన్సిలర్లు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. కౌన్సిల్‌కు సరిపడగా సభ్యులులేని కారణంగా సమావేశాన్ని చైర్ పర్సన్ వాయిదా ప్రకటించి వెళ్లిపోయారు. తన మీద పెట్టిన అవిశ్వాసం పై హైకోర్టు స్టే ఇవ్వడంతో తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు అరుణ కృష్ణమూర్తి తెలిపారు. అయితే గౌరవ సభ్యులు సమావేశానికి హాజరుకాని కారణంగా పట్టణంలో జరగాల్సిన అభివృద్ధి పనులన్నీ ఆగాయని, దీని కారణంగా పట్టణ ప్రజలు అభివృద్ధి పనులు జరక్క తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సమావేశాలకు రాకుండా తన ను మానసికంగా ఆందోళనకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు చేయాలని కౌన్సిల్ ఏజెండాలో గత కొన్ని నెలలుగా ఎజెండా లో ప్రవేశపెట్టామని చెప్పారు కోటి 45 లక్షల రూపాయల సంబంధించిన పనులు తాను పట్టణానికి సంబంధించిన అభివృద్ధి పనులు చేయలేని పరిస్థితి ఏర్పడి ఉందని అన్నారు. కేవలం ఒక వ్యక్తి స్వార్థం కోసం అధికార పార్టీకి సంబంధించిన కౌన్సిలర్లు పాకు లాడుతున్నారని విమర్శించారు. 2026 మార్చి 18 వరకు తాను పదవి లో ఉంటానని ఈ విషయంలో ఎటువంటి అనుమానం లేదని చెప్పారు ఒక వ్యక్తి కుర్చీ కోసం తనపై అవిశ్వాసం ప్రకటించి కౌన్సిలర్లు రాకపోవడం వల్ల పట్టణ ప్రజలు అభివృద్ధి పనులు లేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఎన్ని అడ్డంకులు కలిగించిన ఎన్ని కుట్రలు పన్నినా పట్టణ అభివృద్ధి కోసమే తాను కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నానని చెప్పారు. చైర్ పర్సన్ కుర్చీ పోరాటంలో విజయం నాదేనని చైర్పర్సన్ ప్రకటించారు. అధికార పార్టీ కౌన్సిలర్లు కుర్చీ పోరాటం మాని పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. 2026లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేశారు స్వార్థ రాజకీయాలు మాని అందరు కౌన్సిలర్లు పట్టణ అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్న మహిళా చైర్ పర్సన్ కు సహకారం అందజేయాలని ఆమె కోరారు.

# డిసెంబర్ 1 వరకు వరి కోతలు వాయిదా వేసుకోండి - ఏవో చక్రధర్

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలానికి చెందిన రైతులు డిసెంబర్ 1 వరకు వరి కోతలు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చక్రధర్ తెలిపారు.రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం 29 నుండి డిసెంబర్ 1 వరకు తుఫాను హెచ్చరికను జారీ చేసింది. వరి పంట కోత దశలో ఉంది. కోతలు వాయుధా వేసుకోవలెను. మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో రైతులకు సూచించారు.

# సేంద్రియ వ్యవసాయాన్ని సాగు చేసేందుకు ప్రభుత్వం కృషి

**– మల్లేపల్లి రైతన్న మీకోసంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు**





**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని, అన్నదాతలు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపిఅధ్యక్షులు పోతుల మోహనరావు పిలుపునిచ్చారు.రైతులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రెండు విడతల అన్నదాత సుఖీభవ నిధులు పీఎం కిసాన్ నిధులతో కలిపి కర్షకుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. శనివారం గండేపల్లి మండలం మల్లేపల్లిలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టు బడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలిచేందుకు రైతన్నా మీకోసం పేరుతో ప్రభుత్వంచైతన్యవంతమైనకార్యక్రమాన్ని రూపొందించిందన్నారు.

నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచ సూత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ – పి. యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 14 వేల వంతున అందజేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ. 13,500 మాత్రమే ఇచ్చి మాటతప్పిం దన్నారు. అందరూ వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. మహిళా రైతులకు 35శాతం సబ్సిడీతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామ న్నారు. ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి రైతులకు అన్నివిధాలా ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలి పారు. డ్రోన్లు తదితర ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవ గాహనతో ముందుకు వెళ్లాలని సూచిం చారు. పురుగుమం దులు, ఎరువుల వాడ కాన్ని తగ్గించా న్నా రు. క్యాన్సర్, దీర్ఘకా లిక రోగాలు పెరగ డానికి కారణం రసా యన ఎరువులు, పురుగు మందుల అధిక వినియోగమే నని తెలిపారు. రైతులంతా ప్రకృతి సేద్య ంపై దృష్టి పెడితే మం చి ఫలితాలు వస్తాయ ని తెలిపారు. జగ్గం పేట నియోజకవర్గంలో రైతు బాంధవుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో రైతుల అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలగ రెడ్డి భద్రరావు, తెలగ రెడ్డి ప్రకాష్, జనసేన జిల్లా కార్యదర్శి రామకుర్తి నరసింహ, గ్రంధి నాగబాబు, కోటేశ్వరరావు, చింతపల్లి భద్రరావు, నూకరాజు, దుర్గయ్య వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండల యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) నూతన కార్యవర్గం ఎన్నిక నవంబర్ 28వ తేదీ శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. ఈ సమావేశంలో 2025-26 విద్యా సంవత్సరాలకు గాను నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా జిల్లా యూటీ ఎఫ్ కార్యదర్శి కె.రమేష్ బాబు, పరిశీలకులుగా జిల్లా యూటీఎఫ్ కార్యదర్శి వి.వి. రమణ వ్యవహరించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులుగా ఎన్. వెంకటేశ్వర రావు,అధ్యక్షులుగా పి.నరేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శిగా డి.వి.ఎస్.ఆర్. తారకృష్ణ, కోశాధికారి: కె.మహేశ్వర రావు సహాధ్యక్షులు ఈ. గణపతి సహాధ్యక్షురాలు (మహిళ): వి.రాధిక ఆడిట్ కన్వీనర్ ఎన్.వి.ఎస్. విశ్వేశ్వర రావు, మండల కార్యదర్శులుగా : ఎ.విజయ, పి.విజయ్ కుమార్, పి.రామాంజనేయులు (జెడ్.పి.హెచ్.ఎస్, ఖండవల్లి), కె.రామారావు, ఎ.బాలాజీ(జెడ్.పి.హెచ్.ఎస్, కాకరపర్రు), వి.శ్రీనివాస రెడ్డి, ఎస్.కె. సురా సాహెబ్ మరియు గెల్లా రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా:పి. వెంకట రాముడు, టి.సిహెచ్.సుమం, ఎం.వి.వి.ఎస్.ఆర్. రాజేశ్వర రావు, ఎం. శేఖర్ రాజు, వి.ఎన్.వి. సత్యనారాయణ, పి.నరేంద్రబాబు, డి.వి.ఎస్.ఆర్.తారకృష్ణ మరియు పి.వినయ్ కుమార్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కె.రమేష్ బాబు మరియు పరిశీలకులు వి.వి.రమణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మరియు విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## పంచసూత్రాల అమలుతో వ్యవసాయం లాభసాటి

**– రైతు శ్రేయస్సు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు**
**– టిడిపి నాయకులు గణజాల తాతారావ్**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రైతు శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, అందుకే రైతుల నోట మంచిప్రభుత్వంగా కీర్తించబడుతుందని,పంచసూత్రాల అమలుతో వ్యవసాయం లాభసాటి అవుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గణజాల తాతారావ్ అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు కోసూరివారివీధి గ్రామాల్లో రైతన్నా మీకోసం అన్నదాత సుఖీభవ- వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేకూరేవిధంగా పెట్టుబడికి ఉపయోగపడేలా 67లక్షల మంది రైతులకు 3135కోట్లు రెండవ విడత అన్నదాత సుఖీభవ నిధుల విడుదల చేయడం జరిగిందని, రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో 40358 మంది రైతులకు 28కోట్ల 23లక్షల రూపాయలు, రాజవొమ్మంగి మండలంలో 5490మంది రైతులకు 3కోట్ల76లక్షలు రూపాయలు రైతుల వ్యక్తిగత ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. ఉర్లాకులపాడు, కోసూరివారివీధి గ్రామాల రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం పట్ల రైతులును అభినందించారు. 10సంవత్సరాల క్రితం ప్రకృతి వ్యవసాయంకు రాజవొమ్మంగి ఉర్లాకులపాడు గ్రామము ను ఎంపిక చేశామని, ఇప్పుడు మండలంలో అన్ని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం పట్ల మక్కువ చూపి ప్రకృతి వ్యవసాయం చేసి అధిక లాభాలు ఆర్జించడం ఆనందదాయకంగా ఉందన్నారు. చంద్రబాబు గారు పిలుపునిచ్చిన పంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. పంచసూత్రాల అమలుతో వ్యవసాయం లాభసాటి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు బొరంగి అనుదీప్ , బూత్ కన్వీనర్ కొచ్చా కాసులమ్మ, సచివాలయ అగ్రికల్చరల్ అసిస్టెంట్ రవితేజ మరియు ప్రకృతి వ్యవసాయ సలహా సిబ్బంది బూరా రత్నరాజు, బోడోజు నరసయ్య, రైతులు పాల్గొన్నారు.